11న గ్రూప్ -1 పరీక్ష

-12 నుండి 20వరకు ఇంటర్మీడియట్

-14 నుండి 22 వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

ఈ నెల 11న జరిగే గ్రూప్ -1 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రూప్ -1 ఇంటర్మీడియట్,పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఈ నెల 11న ఆదివారం ఉదయం 10 : 30 నుండి 1 వరకు జరిగే గ్రూపు -1 పరీక్షను జిల్లాలో 15 పరీక్ష కేంద్రాలను కేటాయించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో గ్రూప్ -1కు 4857 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.అభ్యర్థులు 8 : 30 కి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని 10 గంటల 15 నిమిషాలకు పరీక్ష హాలులోకి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.10 : 30 తర్వాత ఎవ్వరిని కూడా పరీక్షా కేంద్రంలోకి లోపలికి అనుమతించడం జరగదని ఆయన అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద మౌలిక వసతులతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెటల్ డిటెక్టర్, ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు షూస్ ధరించరాదని ,మొబైల్ ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని అలాగే అభ్యర్థులు తప్పనిసరిగా ఏదేని గుర్తింపు కార్డును తీసుకొని వచ్చేలా సూచనలు చేయాలని తెలిపారు. ప్రతి మండలం నుండి పరీక్ష సమయానికి ముందే ఆర్టిసి బస్సులు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్టిసి అధికారులను ఆదేశించారు.ఈ నెల 12 నుండి 20 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను 22 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.మొదటి రెండవ సంవత్సరం విద్యార్థులు 7797 మంది పరీక్షలకు హాజరవుతారని అలాగే ఒకేషనల్ కోర్సులో 883 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు.అదేవిధంగా ఈ నెల 14 నుండి 22వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 5735 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతారని తెలిపారు.పరీక్షల నిర్వహణకు అన్ని వసతులతో కూడిన 26 పాఠశాల భవనాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.వివిధ పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వసతులను పర్యవేక్షించాలన్నారు.పరీక్షల నిర్వహణలో రెవెన్యూ,ఆరోగ్య ,విద్యుత్తు శాఖలకు నిర్దేశించిన సూచనలను అమలు చేయాలని తెలిపారు.విద్యార్థులకు పరీక్షల సమయాలను గుర్తించి బస్సులు నడిపించాలని సూచించారు.పరీక్షా సమయాల్లో విద్యుత్తు అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్,జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

10న సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 10వ తేది తెలంగాణ సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో మాట్లాడుతూ... ఈనెల 10న శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 : 30 గంటలకు కార్యక్రమం నిర్వహించాలని ఇట్టి కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారంగా అందరూ ప్రజాప్రతినిధులను ఇన్విటేషన్లు అందజేసి ఆహ్వానించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు వారి సిబ్బందితో కలిసి పాల్గొనాలని సూచించారు.ప్రజల సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీలో ,మండలాలు,మున్సిపాలిటీలతో పాటు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం జరిగినదని,అక్కడ పనిచేసే తహసీల్దార్లు ,ఎంపిడిపోలు,మున్సిపల్ కమిషనర్లు,అందరూ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత ప్రజలకు అందుతున్న సేవలను తెలియ పరచాలన్నారు.అంతేకాక మిషన్ భగీరథ,పంచాయతీరాజ్,రెవెన్యూ పోలీసు శాఖ,వ్యవసాయ శాఖల ద్వారా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల వివరాలను తెలియపరిచే విధంగా కరపత్రాలను ముద్రించాలన్నారు.జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమానికి వచ్చిన వారందరికి మంచి భోజనాలు ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

తాత్కాలిక నియామకాలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలోని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం కార్యాలయంలో తాత్కాలిక నియామకాల క్రింద ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుమన్నవని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ.కే సుదర్శన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలో ఆఫీస్ అసిస్టెంట్/ క్లర్క్, రిసెప్షనిస్ట్ కం డాటా ఎంట్రీ ఆపరేటర్,ఆఫీస్ ఫ్యూన్‌గా పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 15వ తేది సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కోర్టులో దరఖాస్తు చేసుకోవాలన్నారు.గడువు అనంతరం దరఖాస్తులు స్వీకరించబడవాని తెలియజేశారు.అభ్యర్థులు 18 సంవత్సరములు నుండి 1-7 - 2023 నాటికి 34 సంవత్సరాల లోపు వారై ఉండాలన్నారు.ఎస్సీ,ఎస్టీ బిసిలకు 5 సంవత్సరాలు ,వికలాంగులకు 10 సంవత్సరాల వయస్సు సడలింపు ఉంటుందన్నారు.ఆఫీస్ అసిస్టెంట్ / క్లర్క్ పోస్టుకు విద్యార్హత డిగ్రీతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని,రిసెప్షనిస్ట్ కం డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు 7వ తరగతి విద్యా అర్హత కలిగి ఉండాలన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మంచి ఆరోగ్యంతో పాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలని,ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో పాటు విద్యా అర్హతల ధ్రువపత్రాలతో ఈనెల 15 వరకు జిల్లా కోర్టులో అందజేయాలన్నారు.

తెలంగాణ వచ్చాకే చెరువుల కళకళ

-చేపలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి చేరాం : కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

-శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద ఘనంగా ఊరూరా చెరువుల పండుగ సంబరాలు -మూడు రోజుల పాటు జరిగే ఫిష్ ఫెస్టివల్ ప్రారంభం

శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న రాష్ట్ర సాగునీటి వనరుల చైర్మన్ ప్రకాశ్, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు

శామీర్‌పేట చెరువుకట్ట వద్ద ఫిష్ ఫెస్టివల్ స్టాల్స్ ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న కలెక్టర్ అమోయ్‌కుమార్, తదితరులు

శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) జూన్ 8, ప్రభాతవార్త

తెలంగాణ వచ్చాకనే మండుటెండల్లోనూ చెరువులు నీటితో కళకళలాడుతున్నట్లు,చేపలు దిగుమతి స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదగటం ఎంతో గర్వంగా ఉందని, జిల్లాలో ఊరూరా చెరువుల పండుగలు ప్రజలు ఘనంగ జరుపుకుంటున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. మిషన్‌కాకతీయ కింద చెరువుల పూడికలతీయటం వల్ల చెరువులో నీరు పుష్కలంగ ఉంటున్నట్లు ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలను, బిసిలకు వృత్తిల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయంను, పేదలకు ఇళ్ల స్థలాలు కూడ ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. శుక్రవారం నుంచి ప్రారంభిస్తుందన్నారు. గురువారం సాయంత్రం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగ సాగునీటి దినోత్సవం సందర్భంగ చెరువులో నీటిలోకి దిగి మంత్రి మల్లారెడ్డి పూజలు చేశారు. అదే విధంగ డప్పు చప్పులతో, వాయిద్యాలతో బోనాలతో కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు కట్టమైసమ్మ అమ్మవారికి బోనాలు చేసి ర్యాలీగ వెళ్లి అమ్మ వారికి సమర్పించారు. బోనాలతో, బతుకమ్మలతో ఊరూరా చెరువుల పండుగ సంబరాలను ఘనంగ జరుపుకున్నారు. శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మీద మూడు రోజుల పాటు జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చిన్న నీటి పారుదలపై దృష్టి సారించి మిషన్‌కాకతీయ పథకం కింద చెరువుల్లో పూడికలు తీసి, భారీ ప్రాజెక్టు నిర్మాణంతో వాటిని చెరువులకు అనుసంధానం చేయటం ఫలితంగానే తెలంగాణలో చెరువులు వేసవిలోనూ నీటితో కళకళలాడుతున్నట్లు తెలిపారు. చెరువులు బాగుపడితే రైతాంగంకు, మత్స్యకారులకు ఇబ్బందులు అంటూ ఉండవన్నారు. రైతాంగం రెండు పంటలు, మత్స్యకారులు పుష్కలంగ చేపవిత్తనం వేసి ఉత్పత్తి చేసుకోవటానికి అనుకూలంగ మారిందన్నారు. జిల్లాలో మత్స్యసంపద గణనీయంగ పెరిగిందన్నారు. సిఎం కెసిఆర్ అన్ని రైతాంగంను, అన్ని వర్గాలను ఆదుకోవటానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. శామీర్‌పేట, బొమ్మరాసిపేట్ గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వటానికి సిద్ధం చేసినట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద ఫిష్ స్టాల్ ఏర్పాటుకు మంజూరు ఉందని ఫిష్ స్టాల్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రైతాంగం కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి చెరువులను నింపే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నీటికి, విద్యుత్‌కు కొరత ఉండదని, త్రాగునీరు గోదావరి జలాలు రావటం సంతోషకరమన్నారు. రాష్ట్ర సాగునీటి వనరుల చైర్మన్ ప్రకాశ్ మాట్లాడుతూ సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చాక చెరువులను బాగుచేసుకుని పూడికలు తీసుకుని చెరువులు నిండి కళకళలాడుతున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచు వి.బాలమణి ఆధ్వర్యంలో చెరువు వద్ద ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆ తరువాత చెరువు వద్ద సహపంక్తిబోజనాలు, జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిష్‌స్టాల్‌లో చేపల ఆహారంను వంటకాలు చేసిన వాటినికి ప్రజలు కొనుగోలు చేసుకున్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ అగస్త్య, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య వైస్‌ఎంపిపి సుజాత, గ్రామ సర్పంచు వి.బాలమణి, ఎంపిటిసి డి.సాయిబాబు, సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఉపసర్పంచు ఎన్.రమేశ్, జిల్లా మత్స్యశాఖ అధికారి బి.పూర్ణిమ, డిపిఒ రమణమూర్తి,డిఎల్‌పిఒ స్మిత, జిల్లా భూగర్భ జల అధికారి రేవతి, పలువురు వార్డుసభ్యులు, ఎంపిఒ జి.వాణి, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిఒ మంగతాయారు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మాజీ ఎంపిపి చంద్రశేఖర్ యాదవ్, చెరువుకట్ట చైర్మన్ కృష్ణ, మత్స్యసహకార సంఘం అధ్యక్షులు రాజు, ఆయా సంఘాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గారూ కనికరించండి

-జాడ లేని నిర్వాహకులు...పత్తా లేని లారీలు

-పైసలిస్తేనే ధాన్యం మిల్లులకు తరలింపు?

-28 రోజులుగా ధాన్యం కుప్పల వద్ద రైతుల పడిగాపులు

-పట్టించుకోని అధికార యంత్రాంగం

యాలాల జూన్ 8,ప్రభాతవార్త :

వరి ధాన్యం అమ్మకం రైతన్నలకు కత్తి మీద సాములా మారింది. ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న భరోసా ఆచరణలో సాధ్యం కావడం లేదు. అధికారుల,ఎమ్మెల్యేల,మంత్రుల మాటలు కోటలు దాటుతున్నా ధాన్యం మాత్రం కొనుగోలు కేంద్రాలు దాటడడం లేదు.కూలీలు అందుబాటులో లేకపోవడంతో ధాన్యాన్ని రైతులే తూకాలు వేస్తున్నారు.తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో నిర్వాహకులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.లారీలు రాక పోవడంతో రైతులు ధాన్యం కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్నారు.నిర్వాహకుల్లో జవాబుదారితనం కొరవడింది.డబ్బులిస్తేనే ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించే దుస్థితి నెలకొంది.కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన మేర తూకం వేయకుండా బస్తాకు అదనంగా మూడు నుంచి ఐదు కిలోలు ఎక్కువగా తూకం వేస్తూ రైతులను నిండా ముంచుతున్నారు.పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం మిల్లర్ల వద్ద బాతఖాని కొడుతూ రైతన్నల కష్టాలను గాలికొదిలేశారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఈ వ్యవహారం యాలాల మండలంలోని పలు కొనుగోలు కేంద్రాలలో జరుగుతోంది.మండలంలోని లక్ష్మీనారాయణపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిఎంఎస్ అధికారులు నిర్వహిస్తున్నారు.ఈ సెంటర్ నిర్వాహకుల తీరుతో చెన్నారం గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ కేంద్రంలో కూలీలు అందుబాటులో లేకపోవడంతో రైతులే తూకం వేసుకున్నారని తెలిసింది.25 రోజుల కింద తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించ లేదు.తమ ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అడిగితే లారీలు రావడం లేదని నిర్వాహకులు చేతులెత్తేస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు.ఇప్పటివరకూ ఈ గ్రామం నుంచి కేవలం మూడు,నాలుగు లారీల ధాన్యం మాత్రమే మిల్లులకు తరలించినట్లు తెలిసింది.ధాన్యం తరలించేందుకు సెంటర్ వద్దకు లారీలు రావాలంటే రైతులు మూడు నుంచి నాలుగు వేల వరకు ముడుపులు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి,డబ్బులు ఖర్చు పెట్టుకున్న బడా రైతుల ధాన్యం మిల్లులకు చేరిందని,స్తోమత లేని చిన్నా సన్నకారు రైతుల ధాన్యం గత 28 రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద నిలిచిపోయిందని రైతులు వాపోతున్నారు.ఎక్కడ తమ ధాన్యం పాడైపోతుందోనని రైతులు 28 రోజులుగా ధాన్యం కుప్పల వద్ద పడిగాపులు కాస్తూ నానా అవస్థలు పడుతున్నారు.కొంతమంది రైతులు సొంత ఖర్చులు భరించి ట్రాక్టర్లతో ధాన్యాన్ని మిల్లులకు చేరవేసుకున్నారు.అధికారులు స్పందించి లక్ష్మీ నారాయణపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి లారీలను పంపించి ధాన్యాన్ని మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలని చెన్నారం రైతులు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో భారిగా అవినీతి,అక్రమాలు:

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి. ధాన్యం తాలు,తపుకు అంటూ నిర్వాహకులు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన మేర ధాన్యాన్ని తూకం వేయకుండా బస్తాకు సుమారు 3 నుంచి 5 కిలోలు అదనంగా తూకం వేస్తూ దండుకుంటున్నారు.ఇదేమని ప్రశ్నిస్తే వడ్లు బాగలేవు మిల్లుల వద్ద బస్తాకు 3 నుంచి 5 కిలోలు కట్ చేస్తారని నిర్వాహకులు సమాధానం ఇస్తున్నారు. ముంచుకొస్తున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకున్న రైతులు చేసేది లేక నిర్వాహకుల అక్రమాలను భరిస్తున్నారు.రైతుల నుంచి అదనంగా తూకం వేసుకున్న ధాన్యాన్ని నిర్వాహకులు అవే లారీల్లో బినామీ రైతుల పేరిట బిల్లులు చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు.ఇక సొంతంగా ట్రాక్టర్లతో మిల్లులకు తరలించిన ధాన్యాన్ని లారీల్లో తరలించినట్లు మిల్లర్లతో కుమ్మక్కై ట్రక్ షీట్‌లు ఇస్తూ లారీల కిరాయిలను స్వాహా చేస్తున్నారు.యాలాల మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించిన ధాన్యాన్ని లారీలతో తరలించినట్లు ట్రక్‌షీట్‌లు తయారు చేసి లక్షల రూపాయాలు స్వాహా చేస్తున్నారు.ఈ వ్యవహారం అధికార యంత్రాంగానికి తెలిసినప్పటికీ ఉదాసీనంగా వ్యవహరించడం గమనార్హం.జిల్లా కలెక్టర్ స్పందించి కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలకు కళ్లెం వేయాలని యాలాల మండల రైతులు కోరుతున్నారు.

లారీలు రావడం లేదు ప్రతి సెంటర్‌లో ట్రాన్స్‌పోర్టు ప్రాబ్లం ఉంది : నిర్వాహకులు పాండురంగం వివరణ

ప్రతి కొనుగోలు కేంద్రంలో ట్రాన్స్‌పోర్ట్ ప్రాబ్లం ఉంది.తామేం చేయలేం. లారీలు వస్తే ధాన్యాన్ని మిల్లులకు పంపించే ఏర్పాట్లు చేస్తాం అని లక్ష్మీనారాయణపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు పాండురంగం వివరణ ఇచ్చారు.లేబర్‌ల కొరత కారణంగా రైతులే ధాన్యాన్ని తూకం వేసింది వాస్తవమేనన్నారు.అయితే తాము రైతులకు కూలీ (హమాలీ) డబ్బులు చెల్లించామని ఆయన తెలిపారు.ధాన్యం మిల్లులకు తరలించే విషయంలో రైతుల వద్ద డబ్బులు డిమాండ్ చేయలేమని ఆయన కొట్టిపడేశారు.కొంతమంది రైతులు ట్రాక్టర్‌లతో మిల్లులకు ధాన్యం తరలించారని ఆయన తెలిపారు.అయితే నేరుగా ధాన్యాన్ని మిల్లులకు పంపిన రైతులకు ట్రక్‌షీట్‌లు ఇచ్చి ట్రాన్స్‌పోర్టు చార్జీలు రైతులకు అందేటట్లు చూస్తామని పాండురంగం వివరణ ఇచ్చారు.అయితే ఇప్పటివరకూ ఏ ఒక్క రైతుకు కూడా ట్రక్ షీట్ ఇచ్చి ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు రైతులకు అందిన పాపాన పోలేదు.ఇప్పుడు అందేలా చూస్తామనడం కొసమెరుపు.

కాచవాని సింగారంలో అక్రమ కట్టడాల కూల్చివేత

కాచవాని సింగారంలో అక్రమ నిర్మాణాలను జేసీబీ యంత్ర కూల్చివేస్తున్న అధికారులు.

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 8, ప్రభాతవార్త:

మండలంలోని కాచవాని సింగారం ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను గురువారం మండల రెవెన్యూ అధికారులు జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేశారు. ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 66లో ఇటీవల కొందరు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇండ్ల నిర్మాణం చేపట్టగా సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు జేసీబీ యంత్ర సహాయంతో రెండు ఇండ్ల అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. నిర్మాణాలను డిప్యూటీ తహసీల్దార్ బాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కూల్చివేయించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:

జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు రైలుపట్టాలపై పడుకొని ఆత్మహత్యకు యత్నించగా పోలీసులు రక్షించిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. జనగాం జిల్లా నెలుట్ల గ్రామానికి చెందిన గొరిగే శ్రీనివాస్ (29) ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్ వద్ద రైల్వేట్రాక్‌పై పడుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. కాగా తన వ్యక్తిగత కారణాలతో ఎన్ఎఫ్‌సీ నగర్ దగ్గర రైలుకింద పడి చనిపోతున్నానని శ్రీనివాస్ తన తండ్రి కృష్ణకు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో కృష్ణ వెంటనే 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘట్‌కేసర్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఘట్‌కేసర్ ఎస్ఐ అశోక్ స్పందించి శ్రీనివాస్ ఫోన్ లోకేషన్‌ను తెలుసుకొని పట్రోల్ మొబైల్ సిబ్బందికి తెలిపి అతన్ని రక్షించాలని ఆదేశించారు. దీంతో మొబైల్ సిబ్బంది ఎం.సురేశ్, రాజన్నలు లోకేషన్‌ను చేరుకోగా ఒక వైపు నుంచి రైలు వస్తుండటంతో పరుగెత్తుకుంటూ వెళ్లి పట్టాల పడుకున్న శ్రీనివాస్‌ను చాకచక్యంగా ప్రాణాలతో కాపాడారు. శ్రీనివాస్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి తన తండ్రి కృష్ణకు అప్పగించారు. ఈసందర్భంగా సమయస్ఫూర్తిని ప్రదర్శించి ఆత్మహత్యకు యత్నించిన యువకుడు శ్రీనివాస్ కాపాడిన మొబైల్ సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లు అభినందించారు.

.ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులతో శ్రీనివాస్

పండుగ వాతావరణంలో మన ఊరు -మన చెరువు

చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్,ఎమ్మెల్యే,తదితరుల దృశ్యం

శంషాబాద్ జూన్8,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మన ఊరు -మన చెరువు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు.చిన్న గొల్లపల్లి,నర్కుడ గ్రామంలోని చెరువుల వద్ద అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ కొలను సుష్మమహేందర్ రెడ్డి,గొల్లపల్లి కౌన్సిలర్ చెన్నం అశోక్,జడ్పిటిసి నీరటి తన్వి రాజ్,ఎంపిపి జయమ్మ ,నర్కుడ సర్పంచ్ సునిగంటి సిద్దులు చెరువు సంఘం అధ్యక్షుడు నీరటి అశోక్ ముదిరాజ్ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెరువులను అందంగా అలంకరించి పసుపు కుంకుమ పూల తో ముస్తాబు చేశారు.గొల్లపల్లి గ్రామంలో గ్రామస్తులు బోనాలను సమర్పించారు.మున్సిపల్ చైర్మన్ సుష్మామహేందర్ రెడ్డి తలపై బోనం ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను పూడిక తీయడంతో వేసవి కాలంలో సైతం చెరువులు నీటితో కలకలలాడుతున్నాయని అన్నారు. రైతులు గ్రామస్తులు మంచినీటి సాగునీటి అవసరాలను తీర్చడం కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉండదని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి గ్రామస్తులు,అధికారులు ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

బైక్, స్కూటీ ఢీకొని యువకుడి దుర్మరణం

షాద్‌నగర్, జూన్ 8, (ప్రభాతవార్త) :

షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీశంకర్‌పల్లి వద్ద గురువారం బైక్, స్కూటీ ఢీకొని యువకుడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి పట్టణ పరిధిలోని జేపీనగర్‌కు చెందిన యుగేందర్(21) తలకొండపల్లి మీదుగా షాద్‌నగర్ వైపు వస్తుండటంతో లేమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీశంకర్‌పల్లి వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన బైక్,స్కూటీ ఢీకొన్నాయని తెలిపారు. ఈ ప్రమాదంలో యుగేందర్ స్కూటీపై నుంచి ఎగిరి పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు వివరించారు. ఈప్రమాదంలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని వారిని ఆసుపత్రికి తరలించారని సమాచారం.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

శంకర్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఇందుకు సంబంధించి శంకర్‌పల్లి సిఐ ప్రసన్న కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎద్దుమైలారం గ్రామానికి చెందిన లావోజి రామచంద్రారెడ్డి తన పొలం పనులకు వెళ్లి తిరిగి సుమారు మధ్యాహ్నం 2.15 గంటల సమయానికి తన ద్విచక్రవాహనంపై శంకర్‌పల్లి వస్తుండగా సింగపూర్ గ్

ఘనంగా ఆఫిస్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో డిఆర్డిఏ కార్యాలయంలో నిర్వహించిన ఆఫిస్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి పులిమామిడి రాజ న్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో మత్స్యకారులను పట్టించుకున్న పాపానపోలేదని సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు, గంగపుత్రు లకు అనేక నూతన మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేయించి ఉచిత చేప పిల్లల పంపిణీ, మరియు చేపలను మార్కెట్లో అమ్మడానికి ప్రయా ణ సౌకర్యం కోసం టివిఎస్, డిసిఎంలు, మత్స్యకారుల సొసై టీల కోసం సుమారు 518 కమ్యూనిటీలు నిర్మించారాన్నారు. ఇలా అనేక రకాలుగా వివిధ సంక్షేమ ఫలాలు మత్స్యకారుల కొరకు ప్రత్యేకంగా అందిస్తున్నారని తెలిపారు. మత్స్య సహకార సంఘాలలో నూతన సభ్యత్వల విషయంలో అధికారులు సహకరించాలని సం గారెడ్డి జిల్లా ఏడిని కోరారు. చనిపోయిన మత్స్యకారులకు ఇన్సూరెన్స్ల విషయం లో తొందరగా క్లెయిమ్ అయ్యేలా చూడాలని అలాగే 50 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్క మత్స్యకార్మికుడికి పింఛన్ కేటాహించే విధం గా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ, గుండు వెంకన్న, ఉమ్మడి మెదక్ జిల్లా మత్స్యపారిశ్రామిక సంఘం ఛైర్మన్ గున్నాల నర్సింలు, సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీ టిసి కొండల్రెడ్డి, మాజీ సిడిసి వైస్ ఛైర్మన్ విజేందర్రెడ్డి, ముదిరాజ్ సంఘం నియోజ కవర్గ, మండల కన్వీనర్లు, సిఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్, ఏఎంసిని సందర్శించిన నాయకులు

ఏఎంసిలో ఉల్లిగడ్డలను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త: సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట మున్సిపాలిటీ గంజి, వ్యవసాయ మార్కెట్ కమిటీలను బిజెపి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురువా రం సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్రావు, సంగారెడ్డి కౌన్సిలర్ మందులు నాగరాజ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్.. 8ఎస్డిసిపి 2: నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త: సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండలం చినాపూర్ గ్రామానికి సంబంధించిన వెంకట్రామ్రెడ్డి కొడుకు వివాహం జీఎస్ఆర్ గార్డెన్లో, సంగారెడ్డి పట్టణ 13వ వార్డు కౌన్సిలర్ ప్రభుగౌడ్ కూతురు వివాహం గోకుల్ ఫంక్షన్ హాల్లో, జహీరాబాద్ నియోజకవర్గంలోని లింగంపల్లిలో వివాహ వేడుక,పాటు జహీరాబాద్ పట్టణ ముదిరాజ్ సంఘం నాయకుడి వివాహానికి, సం గారెడ్డిలోని జె.ఎస్.ఆర్. గార్డెన్లో మల్లారెడ్డి నర్సింహారెడ్డి కుమారుడి వివాహానికి, మల్లాపూర్ చౌరస్తాలో తాహెర్ ఫంక్షన్ హాల్లో గొల్లగూడెంకు చెందిన కొల్కురి పాండు కుమార్తె వివాహానికి, సదా శివపేట మండలం ఆత్మకుర్ గ్రామంలో ఫంక్షన్హాల్లో కొరమని మల్లేశం కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వా దించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పులిమామిడి రాజన్న, ఆత్మకూరు నాగేష్ బీఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేటలో జోరుగా చేపల అమ్మకం

సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త: సదాశివపేట చేపల మార్కెట్ కొను గోలుదారులతో కిటకిటలాడింది. బుధవారం మృగశిర కార్తె సంద ర్భంగా పట్టణంలోని సిద్దాపూర్ గౌనిలో గల చేపల రవి, ఆర్.కె. దుకాణాలలో జనాలు చేపలు కొనడానికి పోటీ పడ్డారు. డిమాండ్ ఎక్కు వగా ఉండటం వల్ల చేపల వ్యాపారులు స్వల్పంగా ధరలు పెంచి అమ్మారు. ఒక్కోరకం చేపకు ఒక్కో ధర నిర్ణయించి అమ్మకాలు సాగిం చారు. రోహిణి కార్తెలో ఎండలతో అల్లాడిపోయిన జనం మృగశిర కార్తె రాకతో వాతావరణం చల్లబడుతుందని ఆశిస్తున్నారు. చల్లబడిన వాతా వరణంలో శరీరంలోని ఉష్ణోగత తగ్గకుండా చేపలు తింటారు. మృగశిర కార్తె తొలిరోజే చేపలు తింటే ఒంట్లో వేడి పెరిగి ఏడాదంతా ఆరోగ్యంగా ఉంటారని నమ్మకం. మార్కెట్లో డిమాండ్ను గమనించిన వ్యాపారులు బొచ్చె, రవ్వట, వాలుగు, పరం రూ.150 నుండి రూ.160 వరకు ధరలు పెంచి అమ్మారు. కొర్రమీను రూ.400 నుంచి రూ.600 పెంచి అమ్మారు. డిమాండ్ను బట్టి స్వల్పంగా ధరలు పెంచినా మాంస ప్రియులు లెక్కచేయకుండా కొనడం కనిపించింది. మృగశిర కార్తె నాడు చేపలే కాకుండా బెల్లం, ఇంగువ కలిపి తింటారు. ఇలా తింటే ఉబ్బసం రాదని నమ్ముతారు.

మల్లన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ

పటాన్చెరువు, జూన్ 8, ప్రభాతవార్త: పటాన్చెరువు నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందిస్తూ అన్ని ప్రార్థన, దేవాలయాల నిర్మా ణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి తెలిపారు. పటాన్చెరువు మండలం క్యాసారం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మె ల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకు నూతన దేవాలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ్రెడ్డి, వెంకట్రెడ్డి, గ్రామ సర్పంచ్ పెంటయ్య, సీఐ వినాయకరెడ్డి, ఎంపిటిసి రామచందర్, బిఆర్ఎస్ నాయకులు రమేష్, ప్రభాకర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు ప్రాంతియ భాషలలో అందించనుంది

శామీర్పేట జూన్8,ప్రభాతవార్త : ఫోన్ పే తన స్మార్ట్ స్పీకర్లలో వాయిస్ పేమెంట్ నోటిఫికేషన్లను తెలుగులో వినగలిగే ఫీచర్ను ప్రకటించింది. ప్రాంతియ భాషలలో నోటిఫీకేషన్లను అందించడం ద్వారా ఇకపై వ్యాపారు లు తమ కస్టమర్ల పేమెంట్లను తమకు కావాల్సిన భాషలలోనే వినిపిస్తా యని తక్షణమే నిర్ధారించుకోవచ్చు.ఇందుకోసం కస్టమర్ ఫోన్ స్క్రీన్ను చెక్ చేయడం గాని బ్యాంక్ నుండి పేమెంట్ నిర్ధారణ ఎస్ఎంఎస్ కోసం వేచి ఉండటం గాని చేయాల్సిన పని లేదు.ప్రత్యేకించి బిజినెస్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో ఈ ఫీచర్ ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించింది.

ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

హత్నూర జూన్ 8,ప్రభాతవార్త: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన చెరువుల పండుగ కార్యాక్రమం హత్నూర మండ లంలో ఉత్సాహభరిత వాతవరణంలో ఘనంగా జరి గాయి. మండలం లోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని చెరువుల వద్ద చెరువుల పండు గను జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో బతుకమ్మ,భోనాలతో ఊరేగిం పుగా తీసుకువెళ్ళి కట్టమైసమ్మకు బోనా లను సమర్పించారు. ఈసం దర్భంగా కట్టమైసమ్మ దేవాలయాల వద్ద పూజలు నిర్వహించారు. అనం తరం ఆయా చెరువుకట్టల వద్ద ప్రగతి నివేదికలను ప్రదర్శించారు. చెరువు ల పండుగలో ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు,వార్డు సభ్యులు, గ్రామ రైతు సమన్వయ సమితి సభ్యులు, రైతులు, యువకులు, మహిళా సంఘాల సభ్య లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మిషన్కాకతీయ పథకంతో మం డలంలోని చెరువులు, కుంటలు నీటితో నిండి జలకళ ఉట్టిపడుతోందని అన్నారు. గతంలోకంటే అధికశాతం వ్యవసాయం సాగులోకి వచ్చి అన్నదా తల ముఖాలలో అనంతరం ఉట్టిపడుతుందని అన్నారు. చెరువులలో చెపల పెంపకంతో మత్స్యకారులు ఉపాది లభిస్తోందని అన్నారు.

చౌదరిగూడలో ఘనంగా ఊరురా చెరువుల పండుగ

-బతుకమ్మ, బోనాలతో ఊరేగింపు

ఘట్కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువులను అభివృద్ధి చేయడంతో భూగర్భజలాలు పెరిగి పంటలకు నీరు అందుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్కేసర్ మండలం చౌదరిగూడలో గురువారం సాయంత్రం జరిగిన ఊరురా చెరువుల పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చౌదరిగూడలోని దుర్గమ్మ దేవాలయం ఆవరణలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బతుకమ్మ, బోనాలతో మహిళలు ఆటలు ఆడుతూ పాటలు పాడి సందడి చేశారు. మంత్రి మల్లారెడ్డి విచ్చేసి దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా స్థానిక ప్రజాప్రతినిధులు, అర్చకులు పూర్ణకుంభంతో డప్పులతో ఘనంగా స్వా గతం పలికారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ భైరు రమాదేవి రాములుగౌడ్ మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్చంద్రారెడ్డిలను శాలువా లతో సన్మానించారు. దుర్గమ్మ గుడి నుంచి డప్పుశబ్దాల మధ్య ప్రజాప్రతి నిధులు, అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు, బతుకమ్మలతో వెంకటాపూర్ నాడెంచెరువు వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. చెరువుకు మంత్రి కొబ్బరికాయ కొటి నీటిలో పూలదండ వేసి పూజలు చేశారు. అంతకుముందు దుర్గమ్మగుడి పక్కన ప్రభుత్వభూమి సర్వేనంబర్ 808లో కేటాయించిన 20 గుంటల స్థలంలో క్రీడాప్రాంగణం నిర్మాణానికి మంత్రి ప్రజాప్రతినిధులతో కలిసి

చౌదరిగూడలో ఊరురా చెరువుల పండగలో భాగంగా నాడెం చెరువు వద్దకు బతుకమ్మ, బోనాలతో నిర్వహించిన ఊరేగింపులో పాల్గొన్న మంత్రి

దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ శరత్చంద్రారెడ్డి

కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. చౌదరిగూడ, కొర్రెముల, వెంకటాపూర్ గ్రామపంచాయతీల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో వచ్చి ఊరురా చెరువుల పండగలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వెంకటాపూర్ రోడ్డును చెరువు వద్ద పూలు, సీరియల్ లైట్లతో అలంకరించారు. ఈసందర్భంగా మంత్రి మట్లాడుతూ చెరువులు పునరుద్దరణ చేయకుండా గత పాలకులు దశాబ్దాలుగా నిర్లక్ష్యం చేశారని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మిషన్ కా కతీయ ద్వారా చెరువులకు పూర్వ వైభవం తెచ్చారని పేర్కొన్నారు. గత 9 ఏళ్ల లో చేసిన అభివృద్ధిని ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలలో ప్రజలకు తెలియజేస్తూ సంక్షేమ పథకాలను అందిసుత ందన్నారు. అనంతరం ప్రజలకు బోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఏనుగు సుదర్శన్రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రకాష్, డీపీఓ రమణామూర్తి, డిఎల్పిఓ స్మిత, ఎంపిఓ నందకిషోర్, సర్పంచులు భైరు రమాదేవి, ఒరుగంటి వెంకటేశ్గౌడ్, నిరుడి గీత శ్రీనివాస్, కొంతం వెంకట్రెడ్డి, ఎంపిటిసీ సభ్యులు నిరుడి రామారావు, పులకంటి భాస్క ర్రెడ్డి, బొడ్డు వినోద నాగార్జున్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్గౌడ్, పంచా యతీ కార్యదర్శులు గౌతమి, కవిత, లింగారెడ్డి, ఉపసర్పంచులు కుర్ర మహేందర్గౌడ్, కందుల రాజు, గ్రామబీఆర్ఎస్ అధ్యక్షులు చింతపంటి లిం గంయాదవ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వార్డుసభ్యులు, బీఆర్ ఎస్పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరయాంజాల్ గ్రామాన్ని దత్తత తీసుకున్న హకీంపేట్ ఎయిర్ఫోర్స్ అధికారులు

శామీర్పేట, జూన్ 8, ప్రభాతవార్త

దేవరయాంజాల్ గ్రామాన్ని హకీంపేట్ ఎయిర్ఫోర్స్ స్టేషన్ నుంచి సెక్యూరిటీ అధికా రులు దత్తత తీసుకుని సేవలు అందించటానికి ముందుకు వచ్చారు. గురువారం శామీర్పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ గ్రామాన్ని హకీంపేట్ ఎయిర్పోర్సు స్టేషన్ నుంచి సెక్యూరిటీ ఆఫీసర్ ఎస్కె రెడ్డి, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ బాబు, మెడికల్ ఆఫీసర్ ఎకె సింగ్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ రాజీవ్, సీనియర్ సెక్యూరిటీ ఇన్చార్జి అజయ్, ఎన్విరాల్మెంట్ ఇంచార్జి సంజీవ రావు, పలువురు ఎయిర్పోర్సు అధికారులు, సిబ్బంది తేజ, సాయిల్, కార్తీక్, సిం ధు, లక్ష్మి, సాయి, వేణు, జీనో లు విచ్చేసి పర్యావరణ పరిరక్షణ కోసం జీవన విధా నం అనే 7విషయాలపై శక్తిని కాపాడు, నీటిని పొదుపు చేయి, చెత్తను తగ్గించండి, వ్యర్థాలను తగ్గించండి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్నో చెప్పండి, ఆరోగ్యకరమైన జీవన శైలిని అనుసరించాలని, అదే విధంగ భద్రతా వ్యవహారాలు, ఎయిర్పోర్సు పరిసర ప్రాంతాలలో అనుమానదస్పద వ్యక్తులు ఎవరైనా తిరిగినట్లు తెలిస్తే మా దృష్టికి తీసు కరావాలని అన్నారు. డ్రోన్ కెమెరాలు ఎట్టి పరిస్థితిలో ఎయిర్పోర్సు పరిసరాలలో ఉపయోగించరాదని స్పష్టం చేశారు. పలు విషయాలపై వారు గ్రామ నాయకులు, ప్రజలకు అవగాహణ కల్పించారు. దేవరయాంజాల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయటానికి ముందుకు వచ్చిన ఎయిర్ ఫోర్సు ఆఫీసర్ కమాండర్ పంకజ్ జైన్కు, సంబంధిత అధికారులకు గ్రామస్థులు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి అమరం మో

దేవరయాంజాల్లో హకీంపేట్ ఎయిర్ఫోర్స్ అధికారులు దత్తత తీసుకుని మాట్లాడుతున్న దృశ్యం

హన్రెడ్డి, దేవరయాంజాల్ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, మున్సిపల్ బిజెపి అధ్యక్షు లు పి.నర్సింహ్మారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్రెడ్డి,కౌన్సిలర్లు పి.నర్సింగ్రావుగౌడ్, కె.నర్సింగ్రావు, స్థానిక నాయకులు బి.నర్సింగ్, టీచర్ నర్సింహ్మారెడ్డి, నాగరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మండలంలో దూందాంగా చెరువుల పండుగ

-బోనాలతో ఊరెగింపుగా వెళ్ళిన మహిళలు

-గ్రామాలలో నెలకొన్న పండుగ వాతవరణం

జనగాంలో కళాకారులచే చిటికెల భజన ప్రదర్శన

పెద్దేముల్, జూన్ 8, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశమ వార్షికోత్సవాలలో భాగంగా గురువారం పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో చెరువుల పండుగను దూందాంగా నిర్వహించా రు. రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని ఆయా గ్రా మాలలో మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరెగింపుగా చెరువుల వద్దకు వెళ్ళి హరతులు పట్టారు. గంగమ్మ తల్లికి పూజలు నిర్వహిం చారు.డప్పు దోలు వాయిద్యాల చప్పుళ్ళకు శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు.ఉత్సవాల సందర్భంగా జనగాం గ్రామంలో ఆర్ఐ రాజిరెడ్డి అధ్వర్యంలో కళాకారులచే చిటికెల భజన నిర్వహించారు. అనంతరం ఆయా చెరువుల వద్ద అన్నదాన కార్యాక్రమం నిర్వహిం చారు. దశమ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం వల్ల గ్రా మాలలో పండుగ వాతవరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు,యంపిటిసిలు, నీటిపారుదలశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన..స్వామి కళ్యాణోత్సవం

ఎదులాబాద్లో శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి కళ్యాణం నిర ్వహించిన

ఘట్కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:

ఘట్కేసర్ మండలం ఎదులాబాద్లోని భ్రమరాంబమల్లికార్జునస్వామి దేవస్థానంలో గురువారం విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. ప్రతిష్టా పురోహితులు రేవల్లి రాజుశర్మ వైదిక బృందం ఆధ్వర్యంలో ప్రతిష్టా పూజలు వైభంగా జరిపారు. గురువారం ఉదయం యంత్ర ప్రతిష్టా శ్రీభ్రమరాంబికా, గణపతి, సుబ్రమణ్య, శ్రీచక్ర, శ్రీవీరభద్ర, సింహావాహన, శ్రీజ్ఞానసరస్వతీ, శ్రీఅంజనేయ, నవగ్రహ, జీవధ్వజ స్తంభ, బలిపీఠ, శిఖర దేవతల యంత్ర ప్రతిష్టా, విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. మధ్యాహ్నం భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య జరిగింది. కళ్యాణంలో పలువురు దంపతులు పాల్గొని స్వామి, అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పి ంచుకున్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు విచ్చేసి ఆలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా కంట్లం వంశీయులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

డిఇఓ కార్యాలయం ఎదుట ఎబివిపి నాయకుల ధర్నా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 8, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లోని డిఇఓ కార్యాలయం ముందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్ ఆధ్వర్యంలో ఎబివిపి నాయకులు ధర్నా చేశారు. గురువా రం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లోని డిఇఓ కార్యాలయంకు చేరుకున్న ఎబివిపి నాయ కులు ధర్నాకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే చేరుకుని ధర్నా చేస్తున్న ఎబివిపి నాయకులను అడ్డుకుని పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిఇఓ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. గుర్తింపు లేకుండ నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్పైన, అధిక ఫీజులు, పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయటం జరిగిందన్నారు. దీనిలో ఎబివిపి నాయకులు ఎ.శ్రీనాథ్, నాగేశ్, ప్రతీక్, మనోహర్, మనీషా, రాధాశ్రీ, ఆకాశ్, కిషోర్, దినేష్, కార్తీక్, రాఘు వేంద్ర, గణేశ్, మోక్ష, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లోని డిఇఓ కార్యాలయం ముందు ధర్నా చేసిన ఎబివిపి నాయకులను పోలీసులు అడ్డుకుంటున్న దృశ్యం

క్యాన్సర్ను ప్రారంభంలోనే గుర్తిస్తే చికిత్స సులభం

బెజ్జంకి, జూన్ 8, ప్రభాతవార్త : క్యాన్సర్ను ప్రారంభంలోనే గుర్తిస్తే చికిత్సతో నివారించడం సులభమని హార్వెస్టర్ మినిస్ట్రీ డైరెక్టర్ బాలేబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, తాన వారి సహకారంతో సీయోన్ ఎవాంజిలికల్ చర్చ్ అధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన రా ష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరుగంటి అనంద్, సర్పంచ్ ధ్యావనపల్లి మంజుల, ఎస్ఐ ప్రవీణ్రాజులతో కలిసి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ కా న్సర్ బారిన పడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉన్నారని దానికి ప్రధాన కారణం గుట్కా, సిగిరెట్ వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడడమేనని తెలిపారు. సర్పంచ్ మంజుల మాట్లాడుతూ మహిళలు, చిన్న చిన్న అరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయడం సరికాదని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అహార భద్రత కమీషన్ సభ్యులు వోరుగంటి అనంద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంతోనే క్యాన్సర్ వ్యాధి సోకుతుందన్నారు. కార్యక్రమంలో అక్కరవేణి పోచయ్య, చర్చి నిర్వాహకులు మిరియం, విక్కి, సామాజిక సేవా కార్యకర్త ఐలేని శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

బెజ్జంకి, జూన్ 8, ప్రభాతవార్త : మండల పరిధిలోనిఇ వడ్లూర్ గ్రామంలో సర్పంచ్ నలువాల అనిత అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అలయం, విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ను స్థానిక ప్రజాప్రతినిధులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్రెడ్డి, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్గుప్తా, కచ్చు రాజయ్య, నలువాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే రఘునందన్రావు

మిరుదొడ్డి, జూన్ 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని అందె గ్రామ బూత్ అధ్య క్షులు నవీన్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మె ల్యే రఘునందన్రావు గురువారం సిద్దిపేటలో పరామర్శించారు. సిద్దిపేట సురక్ష అసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు నవీన్ అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. నవీన్కు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అయన వెంట పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

పోయిన చరవాణి లభ్యం

చిన్నశంకరంపేట,జూన్ 8, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన సంతో ష్గౌడ్ చరవాణి గత 8 నెలల క్రితం చెగుంట నుండి ఇంటికి వస్తుండగా తన జెబులో నుండి గుర్తుతెలియని వ్యక్తులు దోంగలించారు. బాధితు డు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈ ఐఆర్లో దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తును పరిశిలిం చిన పోలీసులు చరవాణిని మహారాష్ట్రలోని షిర్డిలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడి స్థానిక పోలీ సులకు చరవాణి వివరాల ను వారి కి అందించారు. అక్కడి పోలీసులు చరవాణిని గుర్తించి గురువారం చిన్నశంకరం పేట పోలీస్ స్టేషన్కు అందించారు. ఎస్ఐ సుభాష్ గౌడ్ సం తోష్ గౌడ్కు అందించారు. పోయిన చరవాణి దొరకడంతో అతను సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

కులవృత్తుల ఆర్థిక సాయంలో గీత కార్మికులకు అవకాశం కల్పించాలి

సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 8,ప్రభాతవార్త: బిసి కార్పోరేషన్ ద్వారా చేతివృత్తిదా రులకు, వెనుకబడిన కులాలకు ప్రభుత్వం ఇస్తున్న లక్ష రుపాయల సబ్సిడి రుణంలో కల్లుగీత కార్మి కులకు చోటు కల్పించాలని కల్లుగీత కార్మిక సం ఘం జిల్లా ప్రధానకార్య దర్శి రమేష్గౌడ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్రావుకు విజ్ఞాప్తి చేశారు. గురువారం సంగారెడ్డికి వచ్చిన మంత్రి హరీష్రా వును కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిం దని ఆయన అన్నారు. కల్లుగీత కార్మికులకు ఇందులో ఆవకాశం ఇస్తే వారి ఆర్థిక స్థితిగ తలు మారే ఆవకాశం ఉందని అన్నారు.

రూ.2వేల మద్దతు ధర చెల్లించి ఉల్లి రైతులను ఆదుకోవాలి

సదాశివపేట జూన్ 8,ప్రభాతవార్త: ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సంగారెడ్డి బిజెపి అసెంబ్లీ ఇంచార్జి రాజేశ్వర్రావు దేశ్పాండే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆయన సదాశివపేటలోని మార్కెట్యార్డును పరిశీలించారు. అక్కడ ఉన్న ఉల్లి రైతులు తమబాదలను ఆయనకు వివరించారు. ఈసందర్భంగా రాజేశ్వర్రావు దేశ్పాండే మాట్లాడుతూ రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభు త్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుందని విమర్శించారు. రైతులు తమ సమస్య లను వివరించిన వాటిని పరిష్కరించే వారు కరువయ్యారని ఆరోపించారు.రైతులకు అన్యా యం జరుగుతున్న మార్కెట్ కమీటి అధికారులు కూడ పట్టించుకోవడంలేదని అన్నా రు. మార్క్ఫెడ్ ద్వారా ఉల్లిగడ్డను 2000 మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయా లని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వెంకట్ నర్సింలు, నర్సిం హ్మారెడ్డి, మానిక

ఊరూరా చెరువుల పండుగ

బోనాలతో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

ఎదిరలో చెరువు పండుగ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

చెరువుల పండుగలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

యాచారం మండలంలో...

యాచారం, జూన్ 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పాలనలో 70 ఏళ్ల నాటి అభివృద్ధి కేవలం పదేళ్లలో జరిగిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటిపారుదల శాఖ ప్రగతి నివేదిక కార్యక్రమం ఊరూరా చెరువుల పండుగలో భాగంగా మండల పరిధిలోని చింతపట్ల లక్ష్మణ చెరువు, నందివన పర్తిలోని కామని చెరువు, మల్కీజ్‌గూడ మగ్దుఅలీ చెరువు, మేడిపల్లి తదితర గ్రామాల్లో ఉన్న చెరువు కట్టలపై అమ్మవారికి నైవేద్యం, బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంలో పౌరులకు ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రాధమిక అవసరాలన్నీ సమకూర్చారని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ యాగాలతో రాష్ట్రం సుభిక్ష ంగా సమర్ధవంత ంగా వర్షాలు కురిసి నేడు అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, తహసీల్దార్ సుచరిత, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, ఇరిగేషన్ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, వివిధ శాఖల అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగారం వెంకటయ్య, తక్కలపల్లి తండా సర్పంయ్ జగదీష్, కాజు మహమ్మద్, బొల్లంపల్లి వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, జూన్ 08,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎదిర, పెద్ద ఎల్కిచర్ల, జిల్లెడు గ్రామాల్లో గల చెరువుల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లోని మహిళలు బోనాలతో ఊరెగింపు నిర్వహించి చెరువుల వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తరువాత మిషన్ కాకతీయ పథకం ద్వార చెరువులను ఎంతో అభివృద్ధి పరిచినట్లు పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపిడిఓ మహేష్‌బాబు, ఏపిఎం రామస్వామి, జడ్పిటీసీ బంగారు స్వరూప రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, ఆయా గ్రామాల ప్రజాపత్రినిధులు,నాయకులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో..

తలకొండపల్లి జూన్8,(ప్రభాతవార్త : తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామంలో మత్స్యకారుల తో కలిసి ర్యాలీ నిర్వహించి గ్రామ బోడ్రాయి వార్షోత్సవ సందర్భంగా పూజ లు నిర్వహించి అనంతరం ర్యాలీతో సహదేవి సముద్రం చెరువు కట్ట మైసమ్మ దగ్గర అమ్మవారికి నైవెద్యం పెట్టి బోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ,ఎంపిడిఓ శ్రీకాంత్,ఇరిగేషన్ ఎఈ రమేష్ నాయక్,ఎంపిఓ రఘు, కార్యదర్శి శరత్,ఎఈఓ శిరిష ,ఆర్ఎన్‌బి ఎఈ రవితేజ అధికారులు హాజరై య్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ ఏర్పాడిన తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మాదయపల్లి సర్పంచ్ రామస్వామి,వార్డు సభ్యులు షీషర్ సొసైటి ఉపాధ్యక్షుడు వెంకటయ్య,సెక్రటరీ గోపాల్,కారొబార్ రవి,చంద్రకల ,రాజు గు ప్తా,విజయ్ కుమార్,గ్రామపంచాయతీ సిబ్బంది,వెల్జాల్ మాదయిపల్లి ,చౌదర్ పల్లి చుట్టపక్కల ,నాయకులు,మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో...

షాద్‌నగర్, జూన్ 8, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో విప్లవాత్మక పథకాలు తీసుకొచ్చి పల్లెల రూపురేఖలనే మార్చేశారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కొనియాడారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండగను పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండలం చౌలపల్లి గ్రామంలోని చెరువు వద్ద ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆడపడుచులు చెరువుల వరకు బోనాలతో, బతుకమ్మలతో తరలి వెళ్లారు. అనంతరం చెరువు వద్ద బతుకమ్మలు ఆడి చెరువులో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై మహిళలతో కలిసి బతుకమ్మలను చెరువులో వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ చేసింది ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రభుత్వం. రాష్ట్రం ఏర్పాటు తరువాత చెరువుల పునరుద్ధరణ, ఆయకట్టు స్థిరీకరణ, చెక్ డ్యాంల నిర్మాణంతో పాటు చెరువులను ఎప్పుడూ నిండు కుండల ఉండేలా పూడిక తీయడంతో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సమన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజాఇద్రీస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులతో కలిసి చెరువు వద్దకు చెరుకుంటున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

అమ్మోరితల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి

-మైసమ్మ గుడికి రూ.1లక్ష విరాళమిచ్చిన మాజీ ఎమ్మెల్యే

కోటమైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్ని రూ.1లక్ష విరాళం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

నందిగామ జూన్8,ప్రభాతవార్త :

మాహిమాన్వితమైన కోట మైసమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అమ్మోరు తల్లిని వేడుకున్నారు.గురువారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో కొత్తగా పునఃప్రతిష్టించిన కోటమైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా మైసమ్మతల్లి దేవాలయానికి రూ.1లక్ష ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు.ప్రజలందరిని,సంపూర్ణ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో ఉండే ఆశీర్వదించడమని వేడుకున్నారు.వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ ఎస్ నాయకులు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ ఉన్నారు.

కోట మైసమ్మ విగ్రహా ప్రతిష్టాత్సవంలో వీర్లపల్లి శంకర్

రంగాపూర్ గ్రామంలో జరిగిన కోట మైసమ్మ దేవత విగ్రహా ప్రతిష్ఠ వేడుకల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పాల్గొన్ని పూజలు చేశారు. అమ్మవారి దీవెనలతో ప్రజలందరికి మంచి జరిగేలా ఆశీర్వదించమని వేడుకున్నారు.ఈ వేడుకల్లో జ్ఞానేశ్వర్ ,నవాబ్ పేట రవిందర్ గౌడ్, నందిగామ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగ రజనీకాంత్,చాకలి నర్సింహ్మ,మెక్కొండ రామస్వామిగౌడ్,ఎస్టీసేల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్,మల్లేష్ గౌడ్,బుచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి శంకుస్థాపన చేసిన జడ్పీటిసి

నార్లకుంట తండాలో హనుమాన్ దేవాలయానికి ఎంపిటిసి లచ్చిరామ్ నాయక్, సర్పంచ్ పూజదేవతో కలసి శంకుస్థాపన చేసిన జడ్పీటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్,జూన్ 8 ప్రభాతవార్త :

కడ్తాల్ మండల పరిధిలోని నార్లకుంట తండాలో హనుమాన్ దేవాలయానికి స్థానిక సర్పంచ్ పూజాదేవతో కలిసి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవుళ్లపైన ఆధ్యాత్మిక చింతన ఉండాలని సూచించారు. దేవుడున్నాడని నమ్మిన వారికి దేవుడు తప్పకుండా న్యాయం చేస్తాడని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి లచ్చిరాం, సర్పంచ్ రాములునాయక్, ఉపసర్పంచ్ రాములు నాయక్, వార్డు సభ్యులు రామచందర్, సరోజ లీల, నాయకులు హున్య నాయక్, సక్రు చరిత, రఘువీర్‌నాయక్,కీర్యానాయక్, రాములునాయక్, హరికిషన్ నాయక్, పాండు, రమేష్‌కుమార్, హీరాసింగ్, నిరంజన్, భాస్కర్,రవి,గోపాల్, శ్రీను, సౌమ్య, రమేష్, శ్రీను, రవిందర్, రవి, శంకర్, రాములు,లచ్చిరామ్, శ్రీను, పాండు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

9న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సన్నాహక సభ

శంకర్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

మిషన్ 50 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై జూలై నెలలో లక్ష మందితో జరిగే జాతీయ మహాసభను ఉద్దేశించి ఈ నెల 9న శంషాబాద్‌లోని తొండుపల్లిలో కుంట యాదవరెడ్డి ఫంక్షన్ హాల్లో సాయంత్రం నాలుగు గంటలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ శంకరపల్లి మండలం ఇన్‌చార్జి కాడిగల్ల ప్రవీణ్‌కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ సాధనకు అలుపెరుగని పోరా టం చేస్తు, దళిత అభివృద్ధికి పాటుపడుతున్న నిజమైన ప్రజానాయకుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సంబురాలు ఎందుకు జరుపుకుంటున్నారు?

జిల్లెడు చౌదరిగూడ, జూన్ 08,(ప్రభాతవార్త):

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో సంబురాలు ఎందుకు జరుపుకుంటున్నారని బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య అన్నారు. గురువారం ఆయన విలెకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు చెరువుల పండుగ జరుపుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులు ప్రారంబించకుండ, ఒక్క చెరువులో నీరు నిలిచే పనులు చేపట్టకుండ చెరువుల పండుగ చేసుకోవడమేంటని అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రైతులకు, ప్రజలకు మేలు చేసి పండుగలు జరుపుకోవాలని డిమాండ్ చేశారు.

రుణాలు తీసుకున్న సంఘాలతో అధికారుల బృందం ముఖాముఖి

మొయినాబాద్, జూన్ 8 ప్రభాతవార్త:

మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలోని పలు సంఘాల సభ్యులతో అధికార బృందం గురువారం ముఖాముఖి నిర్వహించారు. రుణాలు తీసుకుని చేస్తున్న వ్యాపారం, అది ఎలా జరుగుతున్నదీ, వ్యాపార టర్నోవర్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం నుంచి బ్యాంకు అధికారులు, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, డిప్యూటీ కమిషనర్‌లతో కూడిన బృందం కనకమామిడి గ్రామంలో పర్యటించింది. అరుంధతి సంఘం సభ్యులైన అరుణతో మాట్లాడగా ఆమె నడుపుతున్న మొబైల్ క్యాంటీన్‌ను సందర్శించారు. ఫ్యాన్సీ స్టోర్ నడుపుతున్న లావణ్య, ఫ్లోర్ మిల్ నడుపుతున్న వాణితో మాట్లాడారు. నెలకు రూ.20 వేల ఖర్చులు పోను లాభాలు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి గురించి గ్రామ సర్పంచ్ జనార్థన్ రెడ్డి వివరించారు. గ్రామంలో సభ్యులు ఆర్థికంగా ఎదగడం చాలా బాగుందని అధికారుల బృందం ప్రశంసించింది. మండల సమాఖ్య కార్యాలయంలో సభ్యుల పనితీరు, కమిటీ చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. లాభాలతో నడుస్తున్న విధానం బాగుందని, పుస్తక నిర్వహణ, మీటింగ్ పద్ధతి చాలా బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్థన్ రెడ్డి, డిపిఎం స్వర్ణలత, బ్రాంచ్ మేనేజర్, ఎపిఎం రవీందర్, సిసి జంగయ్య, అధ్యక్షురాలు మనిల, భార్గవి, అశ్విని, వాణి, రేణుక, నస్రీన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ మహిళా వరస్పర సహాయ సహకార పొదుపు సంఘాన్ని సందర్శించిన అధికారుల బృందం

పండుగలు,సంబురాలు పేరుతో ప్రజలను ఏమారుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

-కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి

షాబాద్, జూన్ 8, ప్రభాతవార్త :

పండుగలు, సంబరాల పేరుతో ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి విమర్శించారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెళ్లి పెద్ద చెరువు వద్ద ప్రభుత్వం నిర్వహిస్తున్న చెరువుల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే, అధికారులు వస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజల అవసరాలకు కనుగుణంగా పలితాలను ఇచ్చే పనులు చేపట్టాలి కానీ కమిషన్లకు, కుంభకోణాలకు పాల్పడే పనులు చేసి పండుగలు, సంబరాలు జరుపుకోవడం ఏంటని అన్నారు. ఈపండుగలు, సంబరాలు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కమిషన్‌దారులకు, కాంట్రాక్టర్లకు మాత్రమేనని సామాన్య ప్రజలకు, రైతులకు కావని అన్నారు. సీతారాంపూర్, పోతుగల్, చందన్‌వెళ్లి గ్రామాల మీదుగా పెద్ద చెరువు కట్టపైకి రహదారిని అనుసంధానం చేసి పర్యాటక కేంద్రంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గడీల కిష్టయ్య, చిప్పలపల్లి గోపాల్, రాంచెందర్, వడ్డే మహేందర్, శ్రీనివాస్, నరేష్, అప్పలి కిష్టయ్య, మల్లేష్, సత్తయ్య, వెంకటయ్య, అంజయ్య, కుమార్, హన్మంత్, జంగయ్య, వెంకటయ్య, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చందన్‌వెళ్లి పెద్ద చెరువు వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చెర్వు పాటుకాల్వ పనుల్లో అధికారుల నిర్లక్ష్యం తగదు

-మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్

కొడంగల్,జూన్ 8ప్రభాతవార్త

కొడంగల్ పెద్ద చచెర్వు పాటుకాల్వ మరమ్మత్తు పనుల్లో ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం తగదని మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు గత సంవత్సరం వానాకాలంలో పెద్ద చెర్వుకు వెళ్ళే పాటుకాల్వలో మురికి తుమ్మ చెట్లు పెరగడంతో పాటుకాల్వకు గండి పడిందన్నారు.అదే సమయంలో కురిసిన భారీ వర్షానికి వరదనీరు ఉధృతి కారణంగా పాటుకాల్వకు గండిపడడంతో పట్టణంలోని మూడో వార్డులోని బాలాజీనగర్ ,మెచ్చగేరి,కుమ్మరివాడల్లోని ఇళ్ళలోని వరదనీరు ప్రవాహంతో నీటిలో ఇళ్ళు మునిగిపోయాయని తెలిపారు.అదే సమయంలో వరద ముంపు ప్రాంతంలో పర్యటించిన ఇరిగేషన్ శాఖ డీఈ కిరణ్ వర్షాకాలం అనంతరం పాటుకాల్వ మరమ్మత్తు పనులు చేపిస్తానని హమీ ఇచ్చి నేటి వరకు ఎలాంటి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఇదే విషయమై డీఈ దృష్టికి తీసుకువెళ్ళగా పాటుకాల్వ మరమ్మత్తు పనులు తమ పరిధిలోకి రాదని ఎకడైన ఫిర్యాదు చేసుకోండంటూ దాటవేసే ధోరణిలో మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రస్తుత వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పెద్దచెర్వు పాటుకాలు మరమమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అవుశాపూర్‌లో ఘనంగా చెరువుల పండుగ

తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా అవుశాపూర్ రాం చెరువు వద్ద పండుగ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 8, ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అవుశాపూర్‌లో గురువారం చెరువుల పండుగ కార్యక్రమం జరిగింది. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన చెరువుల పండుగ కార్యక్రమంలో గ్రామంలోని రాం చెరువు వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, జిల్లా రైతు బంధు సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యుడు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తుల అభివృద్ధికి ఆర్థిక సహాయం

బషీరాబాద్,జూన్ 08,ప్రభాతవార్త:

వెనుకబడిన వర్గాల కుల వృత్తులకు,చేతి వృత్తుల వారికి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందింస్తుందని బషీరాబాద్ ఎంపిడివొ రమేష్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కుల వృత్తులు చేస్తున్న వారు మాత్రమే అర్హులని అన్నారు.ఈ పథకంలో 2018-2019 సంవత్సరంలో 50వేలు పొందిన వారు అనర్హులని తెలిపారు.అర్హత కలిగిన దరఖాస్తుదారులు ఈనెల 20వ తేదీ లోపు మీసేవ కేంద్రాల్లో లేదా అన్‌లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

కిక్కిరిసిన చేపల మార్కెట్

ఆమనగల్లు, జూన్06, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలో గురువారం చేపల మార్కెట్ కొనుగోలుదారులతో క్రిక్కిరిసిపోయింది. మృగశిర కార్తె సంధర్భంగా ప్రజలు చేపల కొనుగోలుకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వడంతో ఎన్నడూ లేని విధంగా మార్కెట్ జనంతో కిటకిటలాడింది. మృగశిర కార్తె పురష్కరించుకుని అమ్మకందారులు రకరకాల చేపలను తీసుకువచ్చి విక్రయించారు. సాయంత్రం చేపల మార్కెట్ మరింత రద్దీగా దర్శనం ఇచ్చింది. జనం ఎగబడడంతో చేపల మార్కెట్ సమీపంలోని మాడ్గుల రోడ్డుపై రాకపోకలకు విఘాతం ఏర్పడింది.

క్రీడలతో స్నేహసంబంధాలు బలపడతాయి

-ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

క్రికెట్ ఆడుతున్న పి.మహేందర్‌రెడ్డి

పెద్దేముల్, జూన్ 8, ప్రభాతవార్త:

క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడుతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న పట్నం క్రికెట్ టోర్నమెంటును గురువారం ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని కలిగిస్తాయని అన్నారు. గ్రామీణ క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యం వెలికితీసేందుకు పట్నం క్రికెట్ టోర్నమెంటు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, పీఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి,రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి,మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, మంబాపూర్ యంపిటిసి వై.శ్రీనివాస్,మాజీ సర్పంచ్‌లు ఇందూరు ప్రకాష్, కిషన్‌రావు, యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి,కుమ్మరి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సివిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు

శంకర్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త: నూతనంగా ఏర్పాటైన మోకిల పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.నరేష్‌ను బిజెపి నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇన్‌స్పెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం బిజెపి నాయకులు వర్రి తులసీరామ్ విజయ్‌కుమార్, శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షుడు రాములు గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎన్ఆర్ఐ రాజాచంద్ర, హరినాథ్ లింగం, సంజీవరెడ్డి, కృష్ణ తదితరులు ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

మోకిల పిఎస్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.నరేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు

ధర్మగిరిలో అన్నదానం

-భారీగా తరలివచ్చిన భక్తుల

శంషాబాద్ జూన్8,ప్రభాతవార్త :

శంషాబాద్ పట్టణంలోని శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో గురువారం జరిగిన సామూహిక అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.సాయిబాబా ఆలయంలో దేవాలయ ఫౌండర్ చైర్మన్ ధరణి మాత,ఆలయ ధర్మకర్త శివసాయి దత్తు ఆధ్వర్యంలో ప్రతి గురువారం ఆదివారం అన్నదాన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.గురువారం మధ్యాహ్నం కాగడ హారతి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.శంషాబాద్ ,మామిడిపల్లి ,జల్లపల్లి ,కాటేదాన్ సిఆర్పిఎఫ్ క్వార్టర్స్ తదితర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో వచ్చిన భక్తులు భోజనాలు ఆరగించి అన్నదాతలను ఆశీర్వదించారు.అన్ని దానాలలోకి అన్నదానం ఎంతో గొప్పదని భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సాయిబాబా అనుగ్రహం పొందాలని శివ సాయి దత్త సూచించారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

శంషాబాద్ జూన్8,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అందత్వ నివారణ కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని మున్సిపల్ కౌన్సిలర్ పొతుగంటి సునీత దయానంద్ గురువారం ప్రారంభించారు.వార్డులోని ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోని కంటి సమస్యలను దూరం చేసుకోవాలని ఆమె సూచించారు.గ్రామీణ ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కంటి సంబంధమైన అనేక సమస్యలు ఉన్నప్పటికి వారు ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తించిన ప్రభుత్వం వారి వద్దకే వైద్యాధికారులను పంపించి కంటి చికిత్సలు చేయిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా పేద ప్రజలకు ఈ పథకం వరం లాంటిదని దీనిని అందరూ వినియోగించుకోని కంటి సమస్యలను శాశ్వతంగా దూరం చేసుకోవాలని సునీత దయానంద్ వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,వైద్యాధికారి డాక్టర్ దివ్య డాక్టర్ సాయి బాబా,సాతంరాయి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

తక్కళ్లపల్లిలో నట్టల నివారణ మందు పంపిణీ

యాచారం, జూన్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామంలో గురువారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కంబాలపల్లి సంతోష ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 100 పశువులకు పరీక్షలు నిర్వహించి నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారులు తెలిపారు. రైతులు, పశుపెంపకందారులు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారులు శ్రావణ్‌కుమార్, మండల అధికారి కిరణ్‌కుమార్, డాక్టర్ రామ్‌లాల్, శెట్టి రవి పాల్గొన్నారు.

పశువులకు నట్టల నివార

నందిగామలో గాలి వాన బీభత్సం

-రోడ్డుపై నిలిపి ఉన్న కారుపై పడ్డ ఫ్లెక్సీ

-తృటిలో తప్పిన భారీ ప్రమాదం

నందిగామలో గాలివానకు కారుపై పడిపోయిన భారీ ఫ్లెక్సీ

నందిగామ జూన్8,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నందిగామలో గురువారం సాయంత్రం భారీ ఈదురు గాలులకు చెట్లు,రోడ్డు పక్కన ఉన్న ఫ్లెక్సీ బానర్లు విరిగిపడ్డాయి.గాలివానతో మొదలై అరగంటపైగా వడగండ్లు పడి భీభత్సం సృష్టించింది.నందిగామ మండల కేంద్రం బస్ స్టాండ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసి సోనియా గాంధీ భారీ ఫ్లెక్సీ ఈదురు గాలులకు రహదారి పై నలిపి ఉన్న ఫిష్ట్ కారుపై పడింది.నందిగామకు చెందిన కారు యజమాని గడ్డమీది రమేష్ కారు నిలిపి పక్కనే ఉన్న హోటల్‌లో టీ తాగడానికి వెళ్లినట్లు చెప్పారు.భారీ ఫ్లెక్సీ కారు పై నుండి తోలగించడానికి అరగంట పాటు శ్రమించాల్సి వచ్చిందన్నారు.కారు పాక్షికంగా దెబ్బతింది.ప్రమాద సమయంలో రహదారి పై ఎవరైనా వచ్చి ఉంటే ప్రాణపాయం జరిగే ఉండేదని అక్కడున్నవారు భయాందోళన వ్యక్తం చేశారు.

భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ

అవుశాపూర్ వేణుగోపాల్ నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల కొరకు భూమిపూజ చేసిన ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 8, ప్రభాతవార్త:

మండలంలోని అవుశాపూర్‌లో రెండున్నర లక్షల మండలనిధులతో నిర్మించదలిచిన భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి భూమిపూజ చేశారు. అవుశాపూర్‌లోని వేణుగోపాల్ నగర్‌లో గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి అధ్యక్షతన భూగర్భడ్రైనేజీ భూమిపూజకు ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కరానికి తన వంతు కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు కనీస వసతులైన తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు కే. వీరేశం, బొడిగే శ్రీనివాస్ గౌడ్, పద్మ నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కవాడీ వామన్‌రెడ్డి, పి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు అపూర్వ స్పందన

జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం

మొయినాబాద్, జూన్ 8 ప్రభాతవార్త:

తొలిసారి నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ నేషనల్ ర్యాంకింగ్ ఈవెంట్‌కు హైదరాబాద్ వేదిక అయ్యింది. నగర శివారులోని మొయినాబాద్ ఫైర్ పాక్స్ స్పోర్ట్స్ అండ్ రిసార్టులో జరుగుతున్న ఈవెంట్లో దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాలకు చెందిన దాదాపు 1850 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. ఈ నెల 4న ప్రారంభమైన ఈవెంట్ 9వ తేదీ వరకు జరుగుతాయి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా జాతీయ ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది. అండర్ 11 నుంచి సీనియర్స్ వరకు 12 విభాగాల్లో క్రీడాకారుల మధ్య పోటీ నిర్వహిస్తున్నారు. జాతీయ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలు విజయవంతంగా సాగుతున్నాయి. ఈ పోటీలు ముగిసిన తర్వాత దీనిలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా ర్యాంకింగ్‌లు ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు. మొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు అపూర్వ స్పందన వచ్చిందని, విజయవంతమైందని జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య కార్యదర్శి కమలేశ్ మెహతా చెప్పారు. ఇలాంటి జాతీయ అంతర్జాతీయ దినోత్సవం ఇంకా అనేకం నిర్వహించేందుకు ఫైర్‌పాక్స్ సిద్ధంగా ఉందని నిర్వాహకుడు విజయ్‌కుమార్ తెలిపారు.

సొంత నిధులతో బతుకమ్మ ఘాట్ వద్ద షెడ్డు నిర్మాణం

-సర్పంచ్ మామిడి వసుంధరమ్మ ఉదారతపై గ్రామస్థుల హర్షం

కొత్తూర్, జూన్ 8, ప్రభాతవార్త :

కొత్తూర్ మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో రూ.2లక్షల నిధులతో సర్పంచ్ మామిడి వసుందరమ్మ బతుకమ్మ ఘాట్ వద్ద షెడ్డును నిర్మించారు. నిర్మాణం పూర్తి కావడంతో ఉప సర్పంచ్ పి.రమేష్, ఎంపీటీసీ అంజమ్మలతో కలిసి షెడ్డును ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ వసుంధరమ్మ మాట్లాడుతూ.... మాపై నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు నిరంతరం గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి తమవంతు సహాయంగా తమ సొంత నిధులతో గ్రామాల అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నేడు కూడా రూ.2లక్షల రూపాయల వ్యయంతో బతుకమ్మ ఘాటు వద్ద షెడ్డు నిర్మించడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. షెడ్డు నిర్మాణంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు రాధిక గణేష్, శారధ, అమృత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థ రెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.

బతుకమ్మ ఘాట్ షెడ్డు నిర్మాణం పనులు

చెరువుల పండగ రైతన్న పండగ : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్,జూన్ 08 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 8వ రోజు ఊరూరా చెరువుల పండగ సందర్భంగా కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మత్స్యకార ముదిరాజ్ సంఘం నేతలు, మహిళలు తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బోనాలు, బతుకమ్మలతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ కూడలి నుండి దేవర చెరువు వరకు బతుకమ్మలు, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గంగమ్మకు అదేవిధంగా కట్టమైసమ్మకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న ప్రభుత్వమని, తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వ వైభవం సంతరించుకుందని, చెరువులు నిండుకుండలా నీటితో కళళాడుతున్నందున రైతన్నల ముఖంలో సంతోషం వ్యక్తం అవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు, రైతుభీమా, ఆసరా, వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్లు మొదలైన అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందిస్తూ అండగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి మానస పుత్రిక మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు కరువయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటిసి దశరథ్‌నాయక్, ఛైర్మన్ వెంకటేష్‌గుప్తా, ఎంపిటిసి లచ్చిరామ్‌నాయక్, సర్పంచ్ సేవ్యాబావోజీ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, కో ఆర్డినేటర్ మంగళపల్లి నరసింహ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, మల్లయ్య, భిక్షపతి, మూడ సువర్ణ, గణేష్, గురిగిల్ల రామచంద్రయ్య, కో ఆప్షన్ సభ్యులు గూడూరు భాస్కర్‌రెడ్డి, కందికంటి వెంకటయ్యగౌడ్, మత్స్యకార ముదిరాజ్ సంఘం నేతలు కేశని యాదయ్య, మూడ బాలయ్య, బోళ్ల సత్యరాయణ, పిడుగు బాలయ్య, మూడ్ అశోక్, కటికపల్లి రమేష్, వెంకటేష్, చెన్నమోని శేఖర్, ఎర్రోళ్ల రాఘవేందర్, యాదగిరి, పాండు, చేగూరి రాములు, ఇంచార్జి తహసిల్దార్ వినోద్, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ మధుసూదనాచారి, ఇరిగేషన్ ఏఈ నిఖిల, వ్యవసాయ అధికారి శ్రీలత, పంచాయతీ ఎపిఎం రాజేశ్వరి, కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.

చెరువుల పండగ సందర్భంగా బోనాలు, బతుకమ్మలతో మహిళలు, ప్రజాప్రతినిధులు

గిరిజన తండాల అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యం

-గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన జడ్పివైస్ చైర్మన్

చాకలిధని గుట్ట తండా నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను భూమి పూజ చేస్తున్న జడ్పివైస్ చైర్మన్

నందిగామ జూన్8,ప్రభాతవార్త :

ఆదరణకు నోచుకొని వెనకబడిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి వాటిని అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దడమే సిఎం కెసిఆర్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.గురువారం నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు,గిరిజన పెద్దల సమక్షంలో వేదబ్రాహ్మణుని మంత్రోచ్చరణల మధ్య భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పివైస్ చైర్మన్ మాట్లాడుతూ....తండాల అభివృద్ధిలో అందరూ పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలన్నారు.తండాలను గ్రామపంచాయతీలుగా చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి అహోర్నిశలు శ్రమిస్తున్న సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్‌ను అభినందించారు.నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని ఈ జీఎస్ నిధులు రూ.20లక్షలతో నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ అధ్యక్షుడు ఎం.శివశంకర్ గౌడ్,వైస్ ఎంపిపి ఎం.మంజుల ,ఉప సర్పంచ్ విస్లావత్ రాణి,వార్డు సభ్యులు తులిచ,గణేష్,శ్రీను నాయక్,డైరెక్టర్ గోపాల్,కొత్తూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పెంటనోళ్ల యాదగిరి ,బండోనిగూడ సర్పంచ్ జెట్టకుమార్,మల్లాపూర్ తండా సర్పంచ్ రవి నాయక్,బిఆర్ఎస్ నాయకులు కిషన్ నాయక్ ,రాందాసు నాయక్,ఆనంద్ నాయక్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,ఎం.రవి నాయక్,నరేష్,కార్యదర్శి శ్రీనివాస్ చారి,పంచాయతీ రాజ్ ఎఈ హేమంత,నందిగామ ఉప సర్పంచ్ మేకొండ కుమార్ గౌడ్,కారొబార్ శ్రీను,పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలలో టీడీపీ సత్తా చాటుతాం

-కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్

ఆమనగల్లు, జూన్06, ప్రభాతవార్త:

కల్వకుర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి తనదైన పాత్రతో రానున్న ఎన్నికలలో ధీటైన సత్తా చాటుతామని ఆపార్టీ కోఆర్డినేటర్, న్యాయవాది అండేకర్ యాదిలాల్ అన్నారు. గెలుపే లక్ష్యంగా తెలుగుతమ్ముళ్ళు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని, మహానాడు, మినీ మహానాడు కార్యక్రమాలు పార్టీ క్యాడర్‌లలో నూతనోత్సహం నింపాయని అదే ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో వచ్చే ఎన్నికలకు పూర్తిగా సన్నదం అవుతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆమనగల్లులో యాదిలాల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా టీడీపీ పార్టీ ఆవిర్భవించిందని, స్వల్పకాలంలోనే టీడీపీ అధికారంలోకి వచ్చి ఎన్నో ఛారిత్రాత్మకమైన సంస్కరణలకు తెరలేపి పేదలకు మెరుగైన సేవలందించిన ఘనత ఉందన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వాలు తెలుగునేలకు చేసిన అభివృద్ధి దశాబ్దాలైన నేటికి ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిందని కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారంగా కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, చేసిన అభివృద్ధి పనులను గడప గడపకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తామని చెప్పారు. గడప గడప కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, ప్రజాస్పందన పార్టీ క్యాడర్‌లో ఆత్మవిశ్వాసం నింపుతుందని యాదిలాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

విలేకరులతో మాట్లాడుతున్న అండేకర్ యాదిలాల్

బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చేరవేస్తున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా విఫలం చెందాడని విమర్శించారు. దశాబ్ది ఉత్సవాలు ఖర్చులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు భారంగా మారాయని ఎద్దేవా చేశారు. గడిచిన 9ఏళ్ళ కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి ఒరగబెట్టిందేమిలేదని యాదిలాల్ ఘాటుగా విమర్శించారు. రానున్న సాధారణ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో టీడీపీ పాత్ర కీలకంగా పోషించనున్నదన్నారు. తనదైన పాత్ర పోషించేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామగ్రామాన కార్యకర్తలు, అభిమానులు పార్టీ పూర్వవైభవం కోసం కృషి చేసేలా సన్నదం చేస్తున్నామని యాదిలాల్ వెళ్ళడించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కండె భాస్కర్, కాలె మల్లయ్య, గుండ్రాతి కుమార్‌గౌడ్, ఎంగలి వేణుమూర్తి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా పనిచేస్తా

-రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ నారాయణ

పూడూరు, జూన్ 8, ప్రభాతవార్త :

ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా పనిచేస్తానని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ నారాయణ పేర్కొన్నారు.రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పదవీ బధ్యతలు చేపట్టిన తరువాత పూడూరు మండలానికి మొదటిసారిగా వచ్చిన నారాయణను గురువారం మండలం పరిధిలోని మన్నెగూడ అతిధిగృహంలో పలువురు ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తు ఉంటుందని వివరించారు.తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తాను విద్యార్థి దశనుండే ఉధ్యమంలో చురుకుగా పనిచేశానని గుర్తు చేశారు.ఉధ్యమ సమయంలో తనపై పలు కేసులుకూడా నమోదయ్యాయని తెలిపారు.కొందరు వ్యక్తులు ఇతర పార్టీవైపు మొగుచూపినా తాను బిఆర్ఎస్ పార్టీలో నిబద్దతతో పని చేసినందున సిఎం కెసిఆర్ గుర్తించి రాష్ట్రస్థాయి చైర్మన్ ఇచ్చినందున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు.ఈ పదవితో తనపై మరింత బాధ్యత పెంచిందని,ఈ ప్రాంత వాసుల సయస్యల పరిష్కారానికి శాయశక్తుల పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పూడుగుర్తి మల్లేశం,జడ్పీటీసి,మేఘమాల,పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్,సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు అనంతరెడ్డి,సర్పంచ్ వినోద్‌గౌడ్,పిఏసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మరెడ్డి,ఉప సర్పంచ్ టి రాజేందర్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి,నాయకులు దయానంద్‌గౌడ్,లక్కం సత్యనారాయణ,జాహెద్,హరీశ్వర్‌రెడ్డి,నర్సింలు,శేఖర్‌గౌడ్,వివిధ గ్రామాల ప్రజలు,పాల్గొన్నారు.



మన్నెగూడ అతిధిగృహంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ నారాయణను సన్మానిస్తున్న పూడూరు మండల ప్రజా ప్రతినిధులు తదితరులు

జిల్లా అదనపు ఎస్పీగా శ్రీనివాస్‌రావు

వికారాబాద్,జూన్ 08, ప్రభాతవార్త:

జిల్లా అదనపు ఎస్పీ కె.శ్రీనివాస్‌రావు గురువారం బ్యాదతలు స్వీకరించారు. గతంలో హైదరాబాద్ సి.ఐ.డి శ్రీనివాస్‌రావు విధులు నిర్వహించారు. వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా బదిలీ పై వచ్చారు. అదేవిధంగా తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో విధులు నిర్వహిస్తున్న జ్యోతిర్మని వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయ ఏఓ గా బదిలీపై వచ్చారు. వీరు బ్యాదతలు స్వీకరించి అనంతరం జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎస్పీ కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్‌రావు, ఏఓ జ్యోతిర్మని

దళితరత్న అవార్డు గ్రహీత ఆనందంకు ఘన సన్మానం

మన్నెగూడ వ్యవసాయ క్షేత్రంలో జాతీయ అంబేద్కర్,దళితరత్న అవార్డుల గ్రహీత ఆనందంను సన్మానిస్తున్న నాయకులు

పూడూరు, జూన్ 8, ప్రభాతవార్త :

హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందంకు ప్రభుత్వం జాతీయ అంబేద్కర్,దళితరత్న అవార్డులు అందజేయడం అభినందనీయమని పలువురు వక్తలు పేన్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి జాతీయ అంబేద్కర్, దళిత రత్న అవార్డులు అందుకున్న హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందంను గురువారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ సమీపంలోగల వ్యవసాయ క్షేత్రంలో శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంనుండి సమాజసేవలో అంచలంచలుగా ఎదిగిన ఆనందం ప్రజాసేవకోసం మరింత దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత దేవనోనిగూడెం వెంకటయ్య,మాజీ సర్పంచ్ శంకరావారి,నాయకులు వెంకట్‌రెడ్డి,భాను,పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరేష్, వైస్ ప్రెసిడెంట్‌గా వీరేష్‌ల నియామకం

మండల యువజన కాంగ్రెస్ విభాగాల అధ్యక్ష,ఉపాధ్యక్షులునరేష్,వీరేష్‌లకు నాయామక పత్రాలను అందజేస్తున్న జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి తదితరులు

పూడూరు, జూన్ 8, ప్రభాతవార్త :

పూడూరు మండల యువజన కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కండ్లపల్లి గ్రామానికి చెందిన నరేష్,వైస్ ప్రెసిడెంట్‌గా కంకల్ గ్రామానికి చెందిన వీరేష్‌లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ మేరకు గురువారం పూడూరు మండల కేంద్రం సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు,పూడూరు పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ చేతులమీదుగా నియామక పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా నరేష్,వీరేష్‌లు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల పార్టీ బాధ్యతలు అప్పగించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనివాస్,సుభాష్,ఎంపిటిసి ఆరీఫ్,నాయకులు నవీన్,నురేందర్,సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల అధ్యాపకుల భర్తీ ప్రక్రియ వాయిదా

బషీరాబాద్,జూన్ 08,ప్రభాతవార్త: ఆదర్శ పాఠశాల,కళాశాలలో అధ్యాపకుల నియామకాలను వాయిదా వేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆ పాఠశాల ప్రిన్సిపల్ అల్తమాష్ జాంగీర్ ను వివరణ కోరగా ఏడి ఆదేశాల మేరకు వాయిదా వేస్తున్నట్లు సమాధానం అందించారు.మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 20 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు.దారఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తాండూర్ మండలం జిన్గర్తి ఆదర్శ పాఠశాలలో నేడు డెమో తరగతులు నిర్వహించనుండంగా ఈ ప్రక్రియ వాయిదా వేయటంతో అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమచారం అందించారు.తదుపరి ప్రకటన వచ్చాక సమాచారం అందిస్తామన్నారు.

ఆరోపణలు: ఆదర్శ పాఠశాల,కళాశాలలో అధ్యాపకుల నియామకాలకు ప్రకటన విడుదల చేసి వాయిదా వేయటంతో దరఖాస్తుదారులు అధికారుల తీరు పై ఆరోపణలు చేస్తున్నారు.తాండూర్ నియోజకవర్గానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఏడి కి ఫోన్ చేసి నియమకాలను వాయిదా వేయించినట్లు విశ్వాసనీయ సమాచారం.అధ్యాపకుల నియామకాల్లో కూడా రాజకీయమా అంటూ దరఖాస్తుదారులు విమర్శలు చేస్తున్నారు.

సిఎం కెసిఆర్ పాలనలో గ్రామాలు సస్యశ్యామలం

-శంకర్‌పల్లి ఎంపిపి గోవర్ధన్ రెడ్డి

ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న శంకర్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు డి.గోవర్ధన్‌రెడ్డి

శంకర్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలన్నీ సస్యశ్యామలంగా మారాయని శంకర్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు డి.గోవర్ధన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లోభాగంగా మండలంలోని జనవాడ, పొద్దుటూరు గ్రామాల్లో ఊరూరా చెరువుల పండుగను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించారని అన్నారు. మిషన్ కాకతీయ పథకంతో చెరువులను బాగుచేయించారని అన్నారు. రైతు బంధు, రైతు బీమాతో రైతులను కెసిఆర్ ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బోనాలు, బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. జడ్పిటిసి చేకూర్ల గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ మొయినుద్దీన్, ఎంపిడివో వెంకయ్య, శంకర్‌పల్లి ఏఎంసి చైర్మన్ మారేపల్లి పాపారావు, సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, ఎంపిటిసి బొల్లారం ప్రవళిక వెంకట్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

వైభవంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు

కొడంగల్‌లో బోనాలతో ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

బతుకమ్మ ఆడుతున్న ఎంపిపి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి

కొడంగల్ మండలంలో

కొడంగల్,జూన్ 8ప్రభాతవార్త : తెలంగాణా దశాబ్ది ఉత్సవాలు కొడంగల్ మండలంలో వైభవంగా కొనసాగుతున్నాయి. 21 రోజుల పాటు అధికారికంగా రోజుకో శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలు,మహిళలు స్వచ్చందంగా పాల్గొంటున్నారు.దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం కొడంగల్ పట్టణంలోని తెలంగ్‌వాడీ మహిళలు పెద్ద ఎత్తున తలపై బోనాలతో ఊరేగింపుగా పట్టణ శివారులోని పెద్ద చెర్వుకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్, మార్కెట్ కమిటీ వైస్‌చెర్మేన్ ఆర్.వాణీయాదవ్‌లు మాట్లాడుతు గతంలో కరువుతో చెర్వులు ఎండిపోయేవని,అలాంటిది తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా చెర్వుల పూడికతీతతో నేడు వేసవి కాలంలోను నీటి జలకళ సంతరించుకుందన్నారు.చెర్వుల్లో నీరు పుష్కలంగా ఉండడంతో రైతులు ఎంతో సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య,చింతకాయల బాలయ్య,కిష్టయ్య,ఆనంద్,వేణు,బొంబాయి కుర్మయ్య,తాటి అనంతయ్యలతో పాటు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

ధారుర్ మండలంలో

ధారుర్ జూన్8,ప్రభాతవార్త : దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నాగారంలో ఎంపిపి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యం లో చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు.గ్రామంలో బోనాలు,బతుకమ్మ,మత్స్యకారుల వలలతో ఊరేగిస్తూ చెరువు వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ...ఏళ్ల క్రితం వరకు తెలంగాణ పల్లెలు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు.స్వరాష్ట్రంలో ప్రగతి అమోఘమన్నారు. సమైక్య రాష్ట్రంలో చిన్న నీటి వనరులనీనన పూర్తిగా నిర్లక్ష